U3S1 Part 3

**ధృఢమైన శరీరం, తెలివైన మనస్సు - ఆరోగ్య కార్యకర్తలు మరియు క్షేత్ర స్థాయి కార్యకర్తల కోసం సమాచార ప్రచారం**

ప్రవర్తనా మార్పు యొక్క ఏ దశలోనూ ఎవరూ డ్రాప్ ఔట్ అవకుండా చూసుకోవడం ఆరోగ్య కార్యకర్తల బాధ్యత. గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే, ప్రవర్తన మార్పు యొక్క ప్రతి దశలోనూ ఆ వ్యక్తి తప్పుకుని తరువాత దశకు వెళ్లకపోయే అవకాశం ఉంది.

పై కథ నుండి శాంతి ప్రవర్తన ప్రక్రియ మార్పునుండి తప్పుకున్న సందర్భాలను మరియు శాంతికి సహాయక వాతావరణాన్ని అందించడానికి పూజా, నిర్మల పోషించిన పాత్రలను, తర్వాతి దశకు ఆమె వెళ్లేలా ఎలా ప్రేరేపించారో చూద్దాం.

మొదటి దశ, అంటే అవగాహన విషయంలో IFAను వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకున్నప్పటికీ, తన అత్తగారు IFAను నమ్మడంలేదని శాంతి నిర్మలతో చెప్పింది. కాబట్టి శాంతి రెండవ దశ అయిన 'కోరిక'కి వెళ్ళలేదు. అయితే తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు IFA మాత్రలు వేసుకోవడం చాలా ముఖ్యమని, పూజ స్నేహపూర్వకంగా శాంతికి చెప్పి IFA మాత్రలను ఇచ్చింది. అంతేకాకుండా, IFA వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు మొదట ఎదుర్కొనే కొన్ని అసౌకర్యాలకంటే చాలా ఎక్కువ అని వివరించింది. ఇక్కడ పూజ IFA మాత్రలు వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు దుష్ప్రభావాల గురించి మాట్లాడింది.

తన ఆడపడుచు కడుపుతో ఉన్న సమయంలో IFA మాత్రలు వేసుకున్న తర్వాత వికారం గురించి ఫిర్యాదు చేసిందని మరియు నల్లని మలాన్ని విసర్జించిందని శాంతికి బాగా తెలుసు. అలాగే, ఆమె తల్లి ఇంకా అత్తగారు ఇద్దరూ IFA మాత్రలు తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ నల్లగా పుడతారని నమ్ముతారు. అయితే పూజ మాటలు విన్న శాంతిలో 'కోరిక' ఏర్పడింది. అందుకే పూజ మరియు నిర్మలకు ఇదే విషయం గురించి తన అత్తగారితో మాట్లాడతానని, IFA మాత్రలు వేసుకునేలా ఆమెను ఒప్పించేందుకు ప్రయత్నిస్తానని చెప్పింది. అయితే, ఆమె కోరిక తర్వాతి దశకు వెళ్లకుండా తప్పుకుంది.

ఆశాకార్యకర్త అయిన నిర్మల, శాంతి ఇంటికి వెళ్లి, IFA మాత్రలను ప్రతిరోజు దాదాపు ఒకే సమయంలో వేసుకోవడానికి శాంతికి సహాయం చేసింది. తద్వారా ఆమె శాంతిని 'జ్ఞానం మరియు నైపుణ్యం' అనే మూడవ దశకు వెళ్లేలా చేసింది. నిర్మల కూడా శాంతి అత్తగారితో మాట్లాడి ఒప్పించడానికి ప్రయత్నించింది. తద్వారా శాంతిని ప్రేరేపించడంతోపాటు సహాయక వాతావరణాన్ని సృష్టించింది. ఇది శాంతి తర్వాతి దశకు వెళ్లడానికి దారి తీసింది. అంటే ప్రయత్నించడానికి దారి తీసింది.

అయితే, పూజ మరియు నిర్మల తన అత్తగారితో మాట్లాడటానికి శాంతిని మళ్లీ కలిసినప్పుడు, శాంతికి IFA వేసుకున్న తర్వాత తలనొప్పి మరియు వికారంగా ఉందని, తల్లి కారణంగా తన మనవడు/మనవరాలికి ఎటువంటి సమస్యలు రాకూడదని ఆమె అత్తగారు శాంతిని మాత్రలు వేసుకోకుండా ఆపి వేసింది. అందువలన, శాంతి "ప్రయత్నించడం" తర్వాత దశ నుండి తప్పుకుంది.

ఇక్కడ పూజ మరియు నిర్మల, శాంతి అత్తగారితో మాట్లాడడమే కాకుండా, శాంతి భర్త రాముతో కూడా మాట్లాడారు. వారు ప్రేరేపించి, సహాయక వాతావరణాన్ని అందించి శాంతి సమస్యలను పరిష్కరించారు. ఈ చొరవ క్రమం తప్పకుండా IFA మాత్రలను వేసుకోడానికి "పునరావృతం" చేయడానికి సహాయపడింది.

తర్వాత గర్భస్థ పరీక్షల సమయంలో శాంతి హిమోగ్లోబిన్ స్థాయి సంతృప్తికరంగా ఉన్నప్పుడు, పూజ ప్రోత్సహించి సహాయక వాతావరణాన్ని కొనసాగించేలా చూసి, శాంతి తన ప్రవర్తనను నిర్వహించేలా చేసింది.

శాంతి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యవంతమైన బిడ్డను ప్రసవించిన తర్వాత, IFA మాత్రలు మరో 180 రోజులు కొనసాగించాలని శాంతికి మరియు ఆమె కుటుంబ సభ్యులకు పూజ చెప్పింది. పూజ, శాంతికి మరింత ప్రేరణనిచ్చి, సహాయక వాతావరణాన్నిఅందించింది. ఈ రకంగా శాంతి IFA మాత్రలను వేసుకోవడమే కాకుండా, ఆమె తన గ్రామంలోని ఇతర గర్భిణీస్త్రీలు మరియు పాలిచ్చే తల్లులు IFA మాత్రలు వేసుకునేలా ప్రేరేపించడం ప్రారంభించింది. తద్వారా మార్పుకు నాందిగా మారింది.

మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్, ANM లేదా మరేదైనా కార్యకర్తగా, మార్పును కొనసాగించడానికి వ్యక్తిని పర్యవేక్షించాలి. మద్దతునివ్వాలి. మహిళలు, కౌమారబాలికలు మొదట కొన్ని రోజులు IFA మాత్రలు తీసుకున్న తర్వాత మానివేస్తున్నట్లు మనకు తెలుసు. అటువంటివారిని తిరిగి మాత్రలు వేసుకునేలా ప్రోత్సహించాలంటే, రక్తహీనత ప్రమాదంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని మనం గుర్తించాలి. ప్రవర్తన యొక్క అవసరాన్ని అర్థం చేసుకోవడంలో వారికి సహాయం చేయాలి.

వ్యక్తులు, కుటుంబాలు మరియు సమాజంలో కోరుకున్న మార్పును చేయడంలో సహాయపడటానికి ఒక అనుకూల వాతావరణాన్ని సృష్టించడం మరియు నిలబెట్టుకోవడం చాలా కీలకమైనది. ఇక్కడ ప్రోత్సాహక కుటుంబం, బంధువులు, పొరుగువారు, కార్యనిర్వాహకులు మరియు స్వచ్ఛంద సేవకుల కౌన్సెలింగ్, నాణ్యమైన సేవలను అందించడం ద్వారా ప్రోత్సహించవచ్చు. అంతేకాకుండా ప్రచారమాధ్యమాలైన ప్రకటనలు, పోస్టర్లు, మరియు ప్రత్యేకమైన ప్రదేశాలలో గోడలపై పెయింటింగ్స్ ద్వారా సందేశరూపంలో చేసి నిరంతర ప్రచారం కూడా ఈమార్పుకి సహాయపడగలదు.